RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 267 పేజీలు - 08 శనివారం 22 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....


- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో మిగతా2లో...



## చిత్ర పరిశ్రమలో విషాదం..

**దిగ్గజ నటి 'షావుకారు జానకి' కన్నుమూత!**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుదిశ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత మిగతా2లో...

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు


- అధికారులకు సంజయ్ జాజు ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మిగతా2లో...

## తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

హైకోర్టులో ముగిసిన వాదనలు: 16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు




## పెల్లెట్ గన్స్ ఉదంతంపై కేసు నమోదు





**తొలి అక్షరం/న్యూఢిల్లీ,21:** ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా రాహుల్ గాంధీ డిమాండ్ మేరకు పెల్లెట్ గన్స్ ఉదంతంపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. బాధితుని వైద్య నివేదిక ఆధారంగా కేసు నమోదు చేయనున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెలువరించాయి. గత నెల జూలై 20న నీట్ పేపర్ లీక్ ను వ్యతిరేకిస్తూ విద్యార్థులు పార్లమెంట్ మార్చ్ కు శాంతియుత నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. విద్యార్థులపై పెల్లెట్ గన్ లతో భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో 19 ఏళ్ల సాహిల్ కు తీవ్ర గాయాలైయ్యాయి. బాధిత యువకుడితో కలిసి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్ స్ట్రీట్ మిగతా2లో...



## క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్ప..

- కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు: కొండా సురేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. 'నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ మిగతా2లో...

## ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి: వర్క్‌షాపులో పలువురు మంత్రుల సూచన






## జిఒ 150ను రద్దు చేయాలి: కల్వకుంట్ల కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** తెలంగాణ స్థానిక విద్యార్థులకే ఎంబిబిఎస్ సీట్లు కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో శుక్రవారం నీట్ ర్యాంకులు సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కవితతో భేటీ అయ్యారు. ప్రభుత్వం 2024లో తీసుకువచ్చిన 150 జిఒ కారణంగా ఇతర రాష్ట్రాలకు మిగతా2లో...

## ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేయాలి: మంత్రి సీతక్క వెల్లడి







## హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

- జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రీం కోర్టు

# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

# జిఒ 150ను రద్దు చేయాలి: కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

చెందిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు వస్తున్నాయని.. ఫలితంగా తెలంగాణ ప్రాంత బిడ్డలకు అన్యాయం జరుగుతోందని వివరించారు. కవిత స్పందిస్తూ, వారం రోజుల్లో ఎంబిబిఎస్ సీట్లు అలకేట్ చేసే అవకాశ ఉండటంతో ప్రభుత్వం తెలంగాణ స్థానిక విద్యార్థులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్య సంవత్సరం నాటికి తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే జిఒ 150ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు నాలుగేళ్లు తెలంగాణలో చదివితే స్థానికత వర్తించేలా జిఒ 150 తేవడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుతోన్న విద్యార్థులకే ఎక్కువ ఎంబిబిఎస్ సీట్లు దక్కుతున్నాయని తెలిపారు. ఏటా సుమారు 1,500 నుంచి 2 వేల సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులకే దక్కుతున్నాయని, ఆ మేరకు తెలంగాణ విద్యార్థులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడేళ్లు ఏ రాష్ట్రంలో జరిగితే అక్కడ స్థానికత వర్తించేలా పాత జిఒను పునరుద్ధరించాలని సూచించారు. నీట్ కారణంగా ఇప్పటికే 15 శాతం సీట్లు కోల్పోతున్నామని, ఏ రాష్ట్రంలో మెడికల్ సీట్ల భర్తీకి ఆ రాష్ట్రమే ఎంట్రన్స్ నిర్వహిస్తే సీట్లు కోల్పోవాల్సిన ఆస్కారమే ఉండదన్నారు. విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉన్న ఈ అంశం అత్యంత సెన్సిటివ్ అని.. ప్రభుత్వం వారం రోజుల్లో ఒక నిర్ణయం తీసుకోకుంటే తెలంగాణ విద్యార్థులకు మళ్లీ అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి వెంటనే ఈమేరకు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్‌పోలను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్టించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు.

# క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్పా..

(మొదటి పేజీ తరువాయి)

కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను'అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పెంచడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకమైనదని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభివర్ణించారు. మీరు ఎక్కువ సంఖ్యలో కూలీలను నమోదు చేసి.. వారితో పనులు చేయించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు లక్షల కంటే తక్కువగా కూలీల నమోదు ఉందని వివరించారు. శుక్రవారం హైదరాబాద్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లుగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు. ఆ సంఖ్యను కనీసం12 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు కూలీలతో పనులు చేయించినప్పుడు.. మనం ఎందుకు చేయించ లేకపోతున్నామని ఫీల్డ్ ప్రతినిధుల బృందాన్ని మంత్రి సీతక్క సూటిగా ప్రశ్నించారు.

# చిత్ర పరిశ్రమలో విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు.

అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పెల్లెట్ గన్స్ ఉదంతంపై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తన ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని సాహిల్ ఆరోపించాడు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.కేసు నమోదు చేసేవరకు స్టేషన్ నుంచి కదిలేది లేదని, నెల రోజులైనా, ఆరు నెలలైన ధర్నా చేస్తానని రాహుల్ గాంధీ భీష్మించారు.

మరోవైపు ఆనాటి ఘటనపై సుప్రీంకోర్టు గురువారం ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని (హెచ్‌పిఇసి) ఏర్పాటు చేసింది.

ఈ కమిటీకి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి నేతృత్వం వహిస్తున్నారు .ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చి, వి. మోహనలతో కూడిన ధర్మాసనం, ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రవిశంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శాలిందర్ కౌర్, మాజీ సీబీఐ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, రిటైర్డ్ మేఘాలయ డీజీపీ ఎల్.ఆర్. బిష్ణోయ్ కూడా సభ్యులుగా ఉంటారని తెలిపింది.

# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించనుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయ వాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచా రం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఎఃఔ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# కక్షతోనే అడ్డుకున్నారు: మంత్రి వాకిటి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 21:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు రాజకీయ కక్షతోనే కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. సిఎం అమెరికా పర్యటనకు అ నుమతి నిరాకరణపై కేంద్ర మంత్రు లు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ప్రజలకు సమాధానం చె ప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. పేద, బడుగు, బలహీన, దళిత, మైనార్టీ వర్గాల పిల్లలకు ప్రపంచస్థా యి విద్యను అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమం త్రి అమెరికా పర్యటనకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సి ఎం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడంద్వారా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోలేరని వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణకు ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలను తీసుకురావడం, విద్యా రంగంలో పెట్టుబడులు, అత్యుత్తమ విద్యా సంస్థల భాగస్వామ్యాలను రాష్ట్రానికి తీసుకురావడం వంటి అంశాల పై చర్చించాలన్నది సీఎం లక్ష్యమని పేర్కొన్నారు. అ మెరికా పర్యటనకు సంబంధించిన అన్ని వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి అ ధికారికంగా పంపించినప్పటికీ అనుమతి నిరాకరించడం దురదృష్టకరమని మంత్రి అన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్‌యస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ వార్డు సభ్యులు గుండా రచనసతీష్ ల నానమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహనికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్ కారింగుల సురేష్ గౌడ్,నాయకులు మాదాసు రవి,యాసం బాల కిషన్,దేవానబోయిన వీరభద్రం,ఈదునూరి వెంకన్న,మాతంగి రాజు,చేరుకు వేంకటాద్రి,గ్రామ సర్పంచ్ గడ్డం రజిత సురేష్ గౌడ్,ఉపసర్పంచ్ రాజశేఖర్,పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దొమ్మటి పురుషోత్తం,వార్డు సభ్యులు కొంకాల సతీష్,యూత్ అధ్యక్షులు ఉమేష్,నాయకులు పిట్టల శ్రీకాంత్,సింగం రాజు,చెట్టేబోయిన సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య విద్యా వ్యవస్థకే మాయనిమచ్చ





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:**కొండమల్లేపల్లి నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ప్రస్తుత విద్యా వ్యవస్థకే మాయనిమచ్చ అని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని రామన్నపేట మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. రూపారెడ్డి హత్య ను నిరసిస్తూ శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల బంద్ కార్యక్రమం నిర్వహించారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధిఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి సుభాష్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుభాష్ సెంటర్ లో ఏర్పాటు చేసిన రూపారెడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కరెస్పాండెంట్స్ మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో కొంతమంది విద్యార్థుల, వారి తల్లిదండ్రులు ధోరణి తీవ్ర ఆందోళనకరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ మనుగడలో గురుతర బాధ్యత వహించే ఉపాధ్యాయులకు రక్షణ కరువైందని, ఇది విద్యా వ్యవస్థ మనుగడకు పెను ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు. రూపారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ టి. మల్లిఖార్జున్, జె. మార్టిన్, జి. నరేందర్ రెడ్డి, కనకచారి, నాగరాజు, శ్రీధర్ ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దుకు చట్టసభల్లో పోరాటం

**జీవో 641 రద్దు కోసం ప్రజల పక్షాన పోరాడుతా:ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి హామీ**

**సిద్ధాపూర్ డంపింగ్ యార్డుపై ఉద్యమం ఉధృతం చేయాలి**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు21:** షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు సంబంధించిన జీవో ఆర్టీ నంబర్ 641ను రద్దు చేయాలని సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందజేశారు. సిద్ధాపూర్‌లో ఎకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం 86 ఎకరాల భూమిని జీహెచ్‌ఎంసీకి బదలాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. డంపింగ్ యార్డుతో సిద్ధాపూర్‌తో పాటు సుమారు 50 గ్రామాల ప్రజల జీవన విధానం, పర్యావరణంపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడే ఈ ప్రాంతంలో కూరగాయల సాగు విస్తృతంగా ఉందన్నారు. జహంగీర్ పీర్ దర్గా, పురాతన దేవాలయాల పవిత్రతకు కూడా భంగం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ప్రజల పక్షాన చట్టసభల్లో పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని, రాజకీయాలకు అతీతంగా యువతను భాగస్వాములను చేయాలని జేఏసీకి సూచించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# బోదాసు నాగరాజు (యాదయ్య) మృతి చాలా బాధాకరం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:**రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోబోదాసునాగరాజు (యాదయ్య) అనారోగ్యం తో మరణించగా మృతుదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియచేసినతెలంగాణా రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం జాక్ కార్యదర్శి సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ఈ కార్యక్రమంలోవార్డ్ సభ్యులు వరికుప్పలస్వామి, రేపాక పారిజాత యాదయ్య,పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,మాజీ ఏఎంసి డైరెక్టర్ మందడి విద్యాసాగర్ రెడ్డి, మంటి లింగస్వామి,రాస వెంకటేష్,మందడి శ్రీధర్ రెడ్డి,మాజీ ఏఎంసి డైరెక్టర్ గర్ధాస్ కరుణాకర్,పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,పాలసంఘము డైరెక్టర్ రాజన్నగారి అలివేలు మురళి,జిట్టబోయిన వెంకటేష్, సింగణబోయిన మల్లేశం,గోళ్లేపల్లి యాదయ్య,కాటేపల్లి యాదయ్య,మేకల నరేందర్,పగుడాల వెంకటేష్,మాధం నాగేష్,భువనగిరి మధు, గర్ధాస్ సాయి, గర్ధాస్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా చౌటుప్పల్ మండల రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్

**కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు భరోసా..**

**డాక్టర్ ఆర్. మాధవరెడ్డి సేవలకు ప్రశంసలు**




**తొలి అక్షరం/చౌటుప్పల్ ఆగస్టు 21:** చౌటుప్పల్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ తన సేవలను నిరంతరం కొనసాగిస్తోంది. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందిస్తూ, అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి వారికి భరోసాగా నిలుస్తోంది. 1993 నుంచి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఆర్. మాధవరెడ్డి సేవాభావాన్ని పలువురు అభినందిస్తున్నారు. కార్యకర్త కష్టాల్లో ఉన్న సమయంలో ముందుగా స్పందించి, వారి కుటుంబానికి అండగా నిలవడం ఆయనలోని మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. డాక్టర్ ఆర్. మాధవరెడ్డి గారు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించడంతో పాటు, అనేక మంది నాయకులను రాజకీయ, సామాజిక రంగాల్లో పరిచయం చేసి ప్రోత్సహించిన ఘనతను సొంతం చేసుకున్నారు. తన సుదీర్ఘ ప్రజా జీవితంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడుతూ వస్తున్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు. "కార్యకర్తకు కష్టం వస్తే పార్టీ గుర్తొస్తుంది.. కానీ ఆ కష్టంలో కార్యకర్తకు అండగా నిలిచే నాయకుడే నిజమైన నాయకుడు" అనే మాటకు డాక్టర్ ఆర్. మాధవరెడ్డి గారి సేవలు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు.



# సామూహికంగా ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**బొబ్బిళ్ళ మురళి గురుస్వామి చైర్మన్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ**

**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగస్టు 21:** శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారి వ్రత కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. చౌటుప్పల్ పురపాలక పరిధిలోని మహిళా భక్తులు తమ సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని, కుటుంబాల్లో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా దేవాలయంలో వందలాది మంది మహిళా భక్తులు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకున్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మోగుదాల పావని రమేష్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు వరకాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, గగులోతు అరుణ శంకర్ నాయక్, దాడి యశ్వంత్ రెడ్డి, ట్రినిటీ విద్యాలయాల ప్రిన్సిపల్ శ్రీమతి ఉజ్జిని మంజుల, పెద్ది స్వాతి కిషోర్ శర్మ, ఉప్పల కుసుమ, చింతల విజయలక్ష్మి, చింతల కరుణ, ఉప్పల దీపిక, పల్సర్ శ్రావణి, జక్కర్తి స్వాతి, దేవరపల్లి



కరుణశ్రీ, దాచేపల్లి లక్ష్మి, దాచేపల్లి రమాదేవి, సింగరికొండ శైలజ, గర్దాసు లక్ష్మి, పారా అనసూయ, మిరియాల లక్ష్మీ ప్రియ, మొగుదాల వెంకటేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, కాసాని అయిలమ్మ, మునుకుంట్ల జయమ్మ, బడుగు గౌరీశ్వరి, బొబ్బిళ్ళ యశోద, చింతకింది ప్రవళిక, సుర్వి జంగమ్మ, రేగలగడ్డ శిరీష, సుర్వి నికిత, బాలగోని ప్రగతి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగస్టు 21:** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖలో వృత్తిపరమైన పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పోలీస్ స్టేషన్‌ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జనరల్ డైరీ ఎంట్రీలు, జజుచీూ పనితీరు, వివిధ రిజిస్టర్లు, రికార్డులు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సమీక్షించారు. అన్ని చట్టబద్ధమైన రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ ఎంట్రీలను కచ్చితంగా, క్రమబద్ధంగా, ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సమర్థవంతమైన పోలీసింగ్‌కు సరైన రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, సందర్శకుడితో మర్యాదగా, ఓర్పుతో, గౌరవప్రదంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో స్వీకరించి, చట్టపరమైన నిబంధనల ప్రకారం వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజల్లో నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. నేరస్తులు అనుసరిస్తున్న కొత్త పద్ధతులు, సైబర్ మోసాలు, ఇతర నేరాల తీరు, వాటి నుంచి ప్రజలు తమను తాము రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడం, ప్రజలతో సమన్వయం పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పించడం ఆధునిక పోలీసింగ్‌లో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిజాయితీ,




వృత్తి నైపుణ్యం, సమగ్ర రికార్డుల నిర్వహణ, ప్రజల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తన సమర్థవంతమైన పోలీసింగ్‌కు ప్రాథమిక సూత్రాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ సిబ్బంది పూర్తి బాధ్యత, అంకితభావం, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను ప్రారంభించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 21వార్డు లో పటేల్ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న సి సి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ పట్టణానిఅన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివారించేందుకు పరిష్కరిస్తామన్నారు, పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జి టి వసంత శ్రీనివాస్, కౌన్సిలర్ మురళి మోహన్ (అప్పి), పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, పులిమామిడి శ్రీశైలం గౌడ్, మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో ఘనంగా శ్రీ వరలక్ష్మీ దేవి వ్రత మహోత్సవం

**గోశిక బాల నరసింహ ప్రధాన కార్యదర్శి శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం**





**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 21:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం శ్రీ వరలక్ష్మీ దేవి వ్రత మహోత్సవం, కుంకుమార్చన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ శ్రీమతి మోగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ బడుగు మోహన్ బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై వరలక్ష్మీ దేవి వ్రత మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు ప్రసాద వితరణ చేయడంతో పాటు భక్తులు ఏర్పాటు చేసిన వాయినాలను స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీ దోర్నాల సాయినాథ్‌తేజస్విని దంపతులు మహిళా భక్తులకు వాయినాలను సమర్పించారు. శ్రీ వరలక్ష్మీ దేవి విగ్రహ దాతగా శ్రీ వడ్డేపల్లి శ్రీశైలంకవిత దంపతులు వ్యవహరించగా, నైవేద్య సమర్పణను కూడా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు శ్రీ బడుగు జయప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీ నోముల రఘునాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీ గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శి శ్రీ గోలి శ్రీనివాస్, కోశాధికారి శ్రీమతి బడుగు సుజాత నరసింహ, ప్రచార కార్యదర్శి శ్రీ కర్నాటి జనార్ధన్, సమన్వయ కార్యదర్శి శ్రీ బాల్యం అనిల్ కుమార్ పాల్గొన్నారు.అలాగే ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ బడుగు లక్ష్మయ్య, శ్రీ బడుగు శ్రీరాములు, శ్రీ గుర్రం వెంకటేశం, శ్రీ గోశిక స్వామి, శ్రీ వనం ధనుంజయ, శ్రీ గోశిక నరసింహ, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు శ్రీ పెద్ది కృష్ణ, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గోశిక శ్రీకాంత్, కార్యదర్శి శ్రీ కాటబత్తిని భీమయ్య, కోశాధికారి శ్రీమతి బడుగు సావిత్రమ్మ, సంఘ డైరెక్టర్లు, శ్రీ భావనాఋషి కళానికేతన్ భజన మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ వరలక్ష్మీ దేవి వ్రత మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

# ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు

- గంపల జీవన్ రెడ్డి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ లాయర్ గంపల జీవన్ రెడ్డి యాదాద్రి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా జిల్లా అధికారుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ షెడ్యూల్ కులాల జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యునిగా తనకు అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపినారు. రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ బోగారం గ్రామ శాఖ అధ్యక్షులు మద్దెలపురి ఐలయ్య మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి గోగు సత్తయ్య తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య ఎండి ఇమామ్ గోగు. హరిప్రసాద్ చీర కొని .నవీన్ గోగు. సురేష్ కానుక మల్లేష్ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# హాస్పిటల్ ప్రాంగణంలో మొక్కలు నాటిన డా. వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/రామన్నపేట, ఆగస్టు 21:** పచ్చదనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆయన వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “మొక్కలు కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి. దీంతో దుమ్ము, కాలుష్యం తగ్గుతుంది. ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రశాంతమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి అందించడమే మా లక్ష్యం“ అని పేర్కొన్నారు.భావితరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించాల్సిన బాధ్యత మనపై ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. సిబ్బంది కూడా తమ బాధ్యతగా నాటిన ప్రతి మొక్కను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. సదాఫ్ ఫాతిమా, డా. లావణ్య, డా. జైనబ్ సుల్తానా, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మల ఆనంద్, హెడ్ నర్స్ సోలి, సిబ్బంది సాయి తేజ, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్‌లోడ్ టిప్పర్ల దూకుడు.. అధికారులు చర్యలు తీసుకోవాలి





**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగస్టు 21:** జిప్లక్‌పల్లి గ్రామం లో క్రషర్ మెషిన్ నుంచి ఓవర్‌లోడ్‌తో టిప్పర్లు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తూ చిన్నకొండూర్ గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులకు,తహశీల్దార్‌కు పలుమార్లు తెలియజేసినా అధికారులు తనిఖీలు నిర్వహించిన రోజే టిప్పర్లు ఆగి, మరుసటి రోజు నుంచి మళ్లీ యథావిధిగా తిరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.కొంతమంది టిప్పర్ డ్రైవర్లు విపరీతమైన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, ప్రశ్నిస్తే తమకు పర్మిషన్ ఉందంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొన్ని వాహనాలకు వేబిల్లులు కూడా లేకుండా ఓవర్‌లోడ్‌తో రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఓవర్‌లోడ్ కారణంగా రోడ్డుపై దుమ్ము, ధూళి విపరీతంగా ఎగసిపడటంతో వెనుక నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రమాదాలు జరిగి పలువురు కాళ్లు, చేతులు విరిగిన ఘటనలు ఉన్నాయని స్థానికులు తెలిపారు.ఇటుకబట్టీల సమీపంలో రహదారి దెబ్బతినడంతో ఇప్పటికే మూడు ప్రమాదాలు జరిగాయని, పలువురికి గాయాలై కాళ్లు, చేతులు విరిగాయని, ఒక మహిళ మృతి చెందిన ఘటన కూడా చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా చిన్నకొండూరు సమీపంలో గ్రామ ప్రజలకు వారానికి ఒకసారి అందించే తాగునీటి పైప్‌లైన్ కూడా టిప్పర్ల రాకపోకల కారణంగా తరచూ పగిలిపోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడుతోందని తెలిపారు. ఓవర్‌లోడ్, వేగ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి టిప్పర్ల ఓవర్‌లోడ్, వేగం, వేబిల్లులు, అనుమతులు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ఒక్కరోజు తనిఖీలతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని దుమ్ము, ధూళి నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరగకుండా అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** వెల్లంకిలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసాన్ని. పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మి వ్రతాలని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో. ప్రజలు మహిళలు పాల్గొన్నారు. మరియు ఆలయ కమిటీ ధర్మకర్తలు. తాటిపాముల స్వామి, ఎడ్ల సంజీవరెడ్డి, కోరబోయినబోయిన కవిత నరసింహ, ఆలయ అర్చకులు పందిళ్ళ విద్యాసాగర్ మొదలగువారు పాల్గొన్నారు

# 23 ఏళ్లుగా పూర్తికాని ధర్మారెడ్డిపల్లి కాలువను పూర్తి చేసి సాగునీరు అందించాలి



**గుంతలమయమైన ఆర్‌ఎంబీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**అర్హులైన పేదలందరికీ పింఛన్లు మంజూరు చేయాలి**

**కొమ్మయిగూడెం గ్రామ సమస్యలపై సిపిఎం నిరసన దీక్ష**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 21:** గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొమ్మాయిగూడెం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి జల్లెల పెంటయ్య మాట్లాడుతూ, ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణం ప్రారంభమై 23 సంవత్సరాలు గడిచినా నేటికీ పూర్తికాకపోవడం దారుణమన్నారు. కాలువను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని భూములు పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలువ పూర్తయితే ఈ ప్రాంతంలోని అనేక మంది రైతులకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వెంటనే బడ్జెట్ కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రామన్నపేటకొమ్మాయిగూడెం మీదుగా పెద్దకాపర్తి వరకు ఆర్‌ఎంబీ రోడ్డు అనేక సంవత్సరాలుగా గుంతలమయంగా మారి కాళ్లు చేతులు విరిగి ప్రాణాలు పోయినా అధికారులు ప్రభుత్వం పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు అధ్వాన్న స్థితిగా ఉన్న రోడ్డును వెంటనే నూతనంగా ఏర్పాటు చేయాలని అన్నారు.గ్రామంలో అనేక మంది అర్హులైన పేదలు ఉన్నప్పటికీ సంవత్సరాలు దాటుతున్ననేటికీ పింఛన్లు అందడం లేదన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వశీ, పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. కొమ్మాయిగూడెం నుండి వెలిమినేడు. సిరిపురం గ్రామాలకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ పార్టీ మండల నాయకులు కూరెళ్ళ నరసింహ చారి,కందుల హనుమంతు, కల్లూరు నాగేష్, బావండ్లపల్లి బాలరాజు,ఆవనగంటి నాగేష్, మేడి ముకుందం,మునుకుంట్ల లేనిన్,పల్లె సత్యం, దీక్షలో కూర్చున్న నాయకులు శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,ఎర్ర రవీందర్,ఎర్ర కాటమయ్య,అంతటి సత్తయ్య, అంతటి నరసింహ, శానగొండ రాము, సాగర్ల శేఖర్,గుణగంటి మల్లేష్, జల్లెల మల్లేశం,ఆకిటి మల్లేశం,ఆకిటి శ్రీను, కడప చరణ్,బాణాల నవీన్ రెడ్డి,గోలి ఉత్తేజ్,కొండగడప నవీన్, జల్లెల శివకుమార్, బోయపల్లి శంకర్, పొట్లచెరువు శంకరయ్య, మాజీ సర్పంచ్ జల్లెల లక్ష్మమ్మ,ఎర్ర సుమలత ఎర్ర అలివేలు, బాత్క ఐలమ్మ,బాత్క మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్2026లో ప్రతి అర్హత గల ఓటరు పేరు తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యం...

**అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు వెంటనే నోటీసులు జారీ చేయాలి**

**ఓటర్లకు 11 రకాల ధృవపత్రాలపై అవగాహన కల్పించి అవసరమైన ఆధారాలు సేకరించాలి**

**సర్ పై క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహనతో అధికారులు, సిబ్బంది పనిచేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:** సర్2026 ప్రక్రియలో ప్రతి అర్హత గల ఓటరు పేరును తుది జాబితాలో కొనసాగించడమే లక్ష్యంగా అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సర్2026పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా కృషి చేయడం వల్ల ఖమ్మం జిల్లాలో అనామలీస్, నో మ్యాపింగ్ కేసులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇతర జిల్లాల్లో ఒక్కో నియోజకవర్గంలో సగటున 50 వేల వరకు అనామలీస్, నో మ్యాపింగ్ ఓట్లు నమోదైనప్పటికీ, ఖమ్మం జిల్లా ప్రస్తుతం కొంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని తెలిపారు.ప్రస్తుతం రెండు ప్రధాన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. మొదటిది అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు నోటీసులు జారీ చేయడం, రెండవది వచ్చే రెండు నెలల్లో క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించడం అని తెలిపారు.సర్ ప్రక్రియపై ప్రతి అధికారి, సిబ్బందికి క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గుర్తించిన వివిధ రకాల అనామలీస్‌పై ప్రత్యేక అబ్స్ట్రాక్ట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పేర్లలో వ్యత్యాసాలు, తండ్రికొడుకుల వయస్సు మధ్య 15 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, తాతమనవడి వయస్సు మధ్య 40 సంవత్సరాల కంటే తక్కువ వ్యత్యాసం, ఒకే ఓటరుకు ఆరు కంటే ఎక్కువ ఓట్లు మ్యాప్ కావడం, తదితర కారణాలతో అనామలీస్ ఏర్పడ్డాయని తెలిపారు.పేరు మార్పు, పేర్లలో వ్యత్యాసాలకు సంబంధించిన అనామలీస్ పరిష్కారంపై ఓటర్ల నుంచి పేరు మార్పుకు గల కారణాన్ని వివరిస్తూ డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. సంబంధిత ఆధారాలను పరిశీలించి కేసులను పరిష్కరించాలని తెలిపారు.విచారణల నిర్వహణకు అవసరమైన అధికారులను నియమించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపి ఎన్నికల సంఘం అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్టార్ అధికారులను గుర్తించి విచారణ ప్రక్రియలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు తుదిజాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీసీ సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారీ, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంఘం సహకారంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో DLSA కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస మాట్లాడుతూ.. వయోవృద్ధుల కోసం ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలు, నాల్సా పథకాల గురించి వివరించారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితం, న్యాయం అందుబాటులో ఉండటం, భరణం, వేధింపులు లేని జీవితం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.వయోవృద్ధుల సంరక్షణ చట్టం, ఉచిత న్యాయ సహాయం, హెల్ప్ లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వయోవృద్ధుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామ పరిధిలోని రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి . ఈ సందర్భంగా బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ తో నెక్కొండ సర్పంచుల ఫోరం అధ్యక్షులు స్థానిక నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది.. ఏ ఈ మరియు కాంట్రాక్టర్ తో మాట్లాడే పనులలో వేగం పెంచాలని మరియు నాణ్యతను పాటించాలని కోరడం జరిగింది.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి శ్రీనివాస్ బామ్మర్ది క్రాంతి–శిల్పా ల కుమారుడు శ్రేయన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,నాయకులు కారింగుల సురేష్ గౌడ్,మాదాసు రవి,దేవానబోయిన వీరభద్రం,మాతంగి రాజు,బొడ్డుపల్లి రాజు,ఊళ్లేరావు ప్రభాకర్,తదితరరులు పాల్గొన్నారు.

# వాసవి ఫంక్షన్ హాల్లో హాల్లో చిన్నారినీ ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 21:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు దర్శనపు క్రాంతికుమార్ –శిల్ప కుమారుడు శ్రేయన్స్ కుమార్ మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారి నీ ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,సహకార సంఘ అధ్యక్షులు చల్లా శ్రీపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి గంద్రకోటి చెన్నకేశవులు, కక్కర్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన తహాశీల్దార్ వీరబాయికి సన్మానం



**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగస్టు 21:** చౌటుప్పల్ మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న చౌటుప్పల్ మండల తహాశీల్దార్ శ్రీమతి వీరబాయిని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో తహాశీల్దార్ వీరబాయికి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె అందిస్తున్న ప్రజాసేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మంకాల లింగస్వామి, పంతంగి ఉపసర్పంచ్ బోయ సదానందం, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల నాయకురాలు ప్రశాంతి, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి...

**కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలి**

**జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహంపై నిరంతర నిఘా:జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:** గోదావరి జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లాలోని వివిధ కాలువలు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.పల్లిపాడుఏన్కూర్ మార్గంలో నిమ్మవాగు ద్వారా వైరా చెరువుకు ప్రవహిస్తున్న నీటిని, ఏన్కూర్ వద్ద సీతారామ కాలువ 18ఎల్ లింక్ (రాజీవ్ సాగర్) ద్వారా నాగార్జున సాగర్ కాలువకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఏన్కూరు ఎన్ఎస్పీ 52వ కిలోమీటర్ వద్ద ఉన్న రెగ్యులేటర్‌ను కలెక్టర్ పరిశీలించి, అక్కడ నీటి మట్టం, ప్రవాహం తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా కాలువల ద్వారా వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతున్న తీరును పరిశీలించారు.కల్లూరు మండలం పాయపూర్ వద్ద మధిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పుణ్యపురం మేజర్ కాలువ ద్వారా చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. కల్లూరు బత్తులపల్లి మార్గంలో ఎన్ఎస్పీ 21 వ ప్రధాన కెనాల్ ద్వారా కల్లూరు పెద్ద చెరువు కు చేరుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.కప్పలబంధం వద్ద ఎన్ఎస్పీపై మధిర బ్రాంచ్ కెనాల్ చీలే 72వ కిలోమీటర్ ప్రాంతాన్ని తనిఖీ చేసి నీటి ప్రవాహ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మధిర బ్రాంచ్ కెనాల్ నుంచి చీలే అవుట్ ద్వారా మేజర్ కాలువకు చేరుతున్న నీటిని వెన్నవల్లి, నేలపాడు, తెలగవరం గ్రామాల వద్ద పరిశీలించారు.మధిర బ్రాంచ్ కెనాల్ 24వ కిలోమీటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న రెగ్యులేటర్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. రెగ్యులేటర్ ద్వారా జరుగుతున్న నీటి ప్రవాహం, దిగువ ప్రాంతాలకు అందుతున్న నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వేంసూరు మండలంలోని లంకాసాగర్ చెరువుతో పాటు వివిధ చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా చెరువులకు నీరు చేరుతున్న విధానం, నీటి లభ్యత తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.కృష్ణా బేసిన్ పరిధిలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నీటి ప్రవాహాల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా కాలువలు, రెగ్యులేటర్లు, అవుట్‌లెట్లను నిరంతరం తనిఖీ చేయాలని, నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇర్రిగేషన్ సీఈ వాసంతి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఎస్ఈ శ్రీకాంత్, వైరా ఈఈ బాబురావు, సత్తుపల్లి ఈఈ అర్జున్, డిఈ లు, ఏఇ లు తదితర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# మునిగేపల్లి ఫోటోగ్రాఫర్ అనంతుల రాంబాబు గౌడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో మునిగేపల్లి ఫోటోగ్రాఫర్ రాంబాబు గౌడ్ సత్తా**

**ఖమ్మం ఫోటోగ్రఫీ కాంటెస్ట్‌లో మునిగేపల్లి అనంతుల రాంబాబుకు గౌడ్ ఘన సత్కారం**

**ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా**

**అవార్డు దక్కించుకున్న మునిగేపల్లి ఫోటోగ్రాఫర్**





**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21:** 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ సెలబ్రేషన్స్ సందర్భంగా హుస్సేన్ ఖాన్ ఆర్ట్ ఫోటోగ్రఫీ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఫోటోగ్రాఫర్ ల కు నిర్వహించిన ఖమ్మం ఫోటోగ్రఫీ కాంటెస్ట్ –2026 బహుమతి ప్రదానం మంగళవారం సాయంత్రం ఖమ్మం చీ+టా భవనం నందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ కాంపిటీషన్ లో ఇరు రాష్ట్రాలకు చెందిన 122 మంది పాల్గొని 1072 ఫోటోలు పోటీ పడి నట్టు నిర్వాహకులు హుస్సేన్ ఖాన్ తెలిపారు. ఈ పోటీలు ఫోటోగ్రఫీ పిక్టోరియల్(బ్లాక్ & వైట్),కలర్, వెడ్డింగ్,ఫెస్టివల్,నేచర్, ప్రీ వెడ్డింగ్, 6 విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల , వీడియో గ్రాఫర్ల అవసరం ఈ రోజుల్లో తమకు చాలా అవసరం ఉందని ఎన్నో కేసులు సాల్వ్ కావడానికి వారు తీసిన ఫోటోలు,వీడియోలు ఉపయోగపడ్డాయి అని అన్నారు. ఫోటోగ్రాఫర్ లు టెక్నాలజీ లో ఎపుడుకపుడుమెరుగు పరుచుకుంటూ ఫోటోగ్రఫీ రంగం లో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా,మునిగేపల్లి కి చెందిన ఫోటోగ్రాఫర్ అనంతుల రాంబాబు గౌడ్ ప్రీవెడ్డింగ్ విభాగం లో తీసిన “ కాబోయే వధూవరులు ఇరువురు పడవలో ప్రయాణిస్తూ ఉన్నటువంటి ఫోటో “ కు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్,షీల్డ్ అవార్డ్ గెలుపొందారు. మంగళవారం ఖమ్మం లో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకల సందర్భంగా ఖమ్మం అడిషనల్ డీయస్ పీ బొజ్జ రామానుజం చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అడిషనల్ డీసీపీ బొజ్జ రామానుజం , ఎఖ ఆర్ట్ ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు హుస్సేన్ ఖాన్, తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ూని. హుస్సేన్,వనమాల శ్రీనివాస చారి, ఖమ్మం జిల్లా ఫోటో& వీడియో గ్రాఫర్స్ అధ్యకుడు మార్గని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకల సందర్భంగా నిర్వచిన పోటీల్లో అవార్డ్ గెలుచుకున్న అనంతుల రాంబాబు గౌడ్ ను ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు,ఎఖ ఆర్ట్ ఫోటోగ్రఫీ వ్యవస్థాపకులు హుస్సేన్ ఖాన్, ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ మరియు మునిగేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగా స్రవంతి–రవి గ్రామ పెద్దలు శ్రీ రామ వీరభద్రం గారు, శ్రీ ముక్కా వీరయ్య చౌదరి , శ్రీ ముక్కా శ్రీనివాస్ , శ్రీ రామా పూర్ణ, శ్రీ కాసుల కృష్ణ దితరులు అభినందించారు

# వేం అన్న“ను కలిసిన నూతన మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి



**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 21:** మహబూబాబాద్ జిల్లాలో నెల్లికుదురు, నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎదళ్ల యాదవరెడ్డి, రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వేం మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసి మానుకోట గడ్డను కాంగ్రెస్ అడ్డగా మార్చాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మానుకోట జిల్లాకు వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. వాటిని ప్రజలకు వివరించాలని సంక్షేమ పథకాలను తెలియపరచాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహించవద్దని అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఎవరైనా పార్టీని బలహీనపరచడానికి కుట్రలు పన్నిన తనకు తెలియపరచాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎమ్మెల్యే,ఎంపీ, భూక్య ఉమా, భరత్ చందర్ రెడ్డి ల సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు నడవాలన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని మానుకోటలో ఇతర ఏ పార్టీలు కూడా అందుకోలేనంత కార్యకర్తల బలంతో ఎదగాలన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు అయిన నెల్లికుదురు మండల అధ్యక్షుడు ఏదళ్ల యాదవరెడ్డి నీ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు వేం నరేందర్ రెడ్డిని సన్మానించారు. నెల్లికుదురు మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఎదల్లా యాదవ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగించినందుకు ఎంపీ వేం నరేందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, స్థానిక ఎంపీ బలరాం నాయక్ కు ఎమ్మెల్యే మురళి నాయక్ కు, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా కు, భరత్ చందర్ రెడ్డి కి,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తన పై బాధ్యతను మరింత పెంచిందని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యత లక్ష్యంగా పని చేస్తానని యాదవ రెడ్డి తెలిపారు.



# పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలి

**జీవో ఎంఎస్ నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలి**

**బీఆర్ఎస్వీ తాలూకా అధ్యక్షులు శీలం శ్రీకాంత్**

**షాద్‌నగర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత**






**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 21:** పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సూచన మేరకు షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శీలం శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తోందన్నారు. డిప్లొమా అనంతరం ఉద్యోగ అవకాశాలతో పాటు ECET ద్వారా బీటెక్‌లో రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీకి అవకాశం ఉందని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల డిప్లొమా గుర్తింపు, ECET లేటరల్ ఎంట్రీ, ప్రభుత్వ ఉద్యోగాల అర్హత, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, పరీక్షా విధానం, సీట్లు, అధ్యాపకులు, మౌలిక వసతుల విషయంలో విద్యార్థుల్లో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే కీలక నిర్ణయాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సాంకేతిక విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు. జీవో ఎంఎస్ నెంబర్ 97ను వెంటనే రద్దు చేసి పాలిటెక్నిక్ కళాశాలలను ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థలోనే యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోని శేఖర్, ఉప సర్పంచ్ ధీమ గణేష్, బీఆర్ఎస్వీ నాయకులు తుప్పుడు నరసింహా, వడ్డె మహేష్, సంజు నాయక్, ప్రవీణ్, సత్యం, సతీష్, సాయితేజ, తేజ, శివ నాయక్, నవీన్, ఉదయ్, నగేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడెం గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన





**తొలి అక్షరం/నెల్లికుదురు ఆగస్టు 21:** నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో ముత్యాలమ్మ దేవుని విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా భక్తులు పూజలతో ముత్యాలమ్మ గుడిలో ముత్యాలమ్మ దేవుని ప్రతిష్టాపన చేయడం జరిగింది. గ్రామంలో ఉన్న భక్తులందరూ దేవునికి పాలభిషేకాలతో కొబ్బరి, కాయలు కొట్టి భక్తులు తమ మొక్కులు సమర్పించుకున్నారు. మూడు రోజుల ముత్యాలమ్మ దేవుని పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. అదేవిధంగా నిన్న ముత్యాలమ్మ తల్లి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుతో విగ్రహాన్ని భక్తులు ప్రతిష్టాపన చేయడం జరిగింది. గ్రామంలో మున్నూరు కాపు ముత్యాలమ్మ, అదేవిధంగా మాల సంఘం ముత్యాలమ్మ దేవుళ్ళ కొలువు తీరడం జరిగింది.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం

- **ఆపరేషన్స్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ/ఓపీ) ఎన్.వేణుగోపాల్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు21:** వేసవి కార్యాచరణ ప్రణాళిక (సమ్మర్ యాక్షన్ ప్లాన్) పనుల నిమిత్తం నేడు బోడుప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆపరేషన్స్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ/ఓపీ) ఎన్.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగోల్ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ నుంచి 33/11 కేవీ బోడుప్పల్ సబ్‌స్టేషన్ వరకు నిర్మిస్తున్న 33 కేవీ నూతన లైన్ కొరకు 17 విద్యుత్ టవర్ల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పనుల నిమిత్తం 33/11 కేవీ బోడుప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఇందిరానగర్ ఫీడర్‌లో లైన్ క్లియరెన్స్ (ఎల్సి) తీసుకోనున్నారు. **అంతరాయం కలిగే సమయం: ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు:** శ్రీ సాయిభవానీ నగర్,సాయిరామ్ నగర్,శ్రీనివాస కాలనీ,ఎస్సీ బస్తీ,ఆనంద్ నగర్,బొమ్మక్ బ్రదర్స్ కాలనీ, బృందావన్ కాలనీ,ఈస్ట్,వెస్ట్ హనుమాన్ నగర్. సదరు ప్రాంతాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

# దివ్యాంగుల చైతన్యానికి 'వికలాంగుల వాయిస్' దిక్సూచి..:ఉమ్మర్ ఖాన్

**హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరణ**

**ఆగష్టు 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వేడుకలు**

**'రాజ్యాంగ హక్కులు - భావప్రకటన స్వేచ్ఛ'పై ప్రత్యేక సెమినార్**




**తొలి అక్షరం/హైదరాబాద్:** 'వికలాంగుల వాయిస్' మాస పత్రిక 12వ వార్షికోత్సవ ఉత్సవాలను ఈ నెల (ఆగష్టు) 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పత్రిక గౌరవ సలహాదారులు పి. ఉమ్మర్ ఖాన్ వెల్లడించారు. శుక్రవారం హెలెన్ కెల్లర్ విద్యా సంస్థల ప్రాంగణంలో వార్షికోత్సవ పోస్టర్‌ను పత్రిక ఎడిటర్ యం. అడివయ్య, మేనేజర్ కె. వెంకట్, ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కోశాధికారి ఆర్. వెంకటేష్, హెచ్.కె. రిహ్యాబిలిటేషన్ డైరెక్టర్లు అర్ముగం, శశిధర్ రెడ్డిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి. ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లో దివ్యాంగులలో సామాజిక, రాజకీయ చైతన్యం తేవడానికి నడుస్తున్న ఏకైక మాస పత్రిక 'వికలాంగుల వాయిస్' అని కొనియాడారు. గత 11 ఏండ్లుగా నిరంతరాయంగా వెలువడుతున్న ఈ పత్రిక దివ్యాంగుల హక్కుల పోరాటాలకు దిక్సూచిగా, మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. చట్టాలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సమాచారాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగుల వద్దకు తీసుకెళ్తూ, వారి చేతిలో ఒక ఆయుధంగా ఉపయోగపడుతోందని వివరించారు. వార్షికోత్సవం సందర్భంగా 'రాజ్యాంగ హక్కులు - భావప్రకటన స్వేచ్ఛ - సవాళ్లు' అనే ముఖ్యమైన అంశంపై సదస్సు (సెమినార్) కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగష్టు 26న మధ్యాహ్నం 1.00 గంటకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యే ఈ వార్షికోత్సవ వేడుకలకు దివ్యాంగులు, హక్కుల కార్యకర్తలు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పత్రిక మేనేజర్ కె. వెంకట్ పిలుపునిచ్చారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్‌లతో పిల్లల భద్రతకు బాధ్యులు ఎవరు?

- ఫిట్నెస్ లేని బస్సులు తొర్రూరు రోడ్లపై పరుగులు
- పిల్లలతో ఉన్న బస్ రథ చక్రం ఊడి పోవడం
- పిల్లలకు తప్పిన పెను ప్రమాదం
- నిద్ర పోతున్న ఆర్టీఏ, విద్యా శాఖ అధికారులు
- పిల్లల రక్షణ ఎవరి బాధ్యతది



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 21:** తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని కంటాయపాలెం రోడ్డులో గల సెంట్ సావియో పాఠశాలకు చెందిన ప్రైవేట్ బస్సు 30 మంది పిల్లలతో శుక్రవారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో అన్నారం రోడ్డులో వెళ్తుండగా బస్సు వెనక టైర్ ఊడిపోవడంతో బస్సులో ఉన్న 30 మంది పిల్లలు భయభ్రాంతులకు గురైభయానక,వాతావరణంలో సృష్టించింది. ఏమీ తెలియని వయసులో ఉన్న పది సంవత్సరాల లోపు పిల్లలు కావడంతో ఆ ప్రాంతమంతా భయానక వాతావరణం ఏర్పడినది. పిల్లలకు ఏమీ కాకపోవడంతో ఒక్కసారిగా తొర్రూర్ మున్సిపల్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు టైర్ ఊడి పోయే వరకు చూసుకోలేని డ్రైవర్ను పెట్టుకొని నడిపిస్తున్న స్కూల్ యాజమాన్యాము పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న ఆర్టీఏ అధికారులు కానీ విద్యాశాఖ అధికారులు కానీ చర్యలు ఏమాత్రం తీసుకోకపోవడం చర్చనీయాంశం** తొర్రూర్ మున్సిపల్ పరిధిలో ఆర్యభట్ట, నలంద, లిటిల్ ఫ్లవర్, సెయింట్ పాల్, వికాస్,అభయాస్, సెయింట్ సావియో, పి ఎస్ ఆర్, సిద్ధార్థ, మొదలగు పాఠశాలల బస్సులతో తొర్రూర్ వరంగల్ హైవే రోడ్డు లింక్ రోడ్లు ఉదయం సాయంత్రం పిల్లలతో కిటకిటలాడుతూ ఆర్టీసీ లారీ టూవీలర్స్ నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రోడ్లలో ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతుంటే ఆర్టీఏ అధికారులు గానీ మండల విద్యాశాఖ అధికారి గాని, జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. పాఠశాలలపై తర్చు ఏదో ఒక సమస్యలు ఉన్నాయని పత్రిక ముఖంగా సమస్యలు తెలిపిన పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్యాశాఖ అధికారుల వల్ల ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని నమ్మకం ప్రజలకు కలుగుతున్న ది. ఇప్పటికైనా పాఠశాలలపై స్కూల్ డ్రెస్సులు నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు టై లు పాఠశాల యాజమాన్యం వారే అమ్ముతున్నారనే సమాచారాన్ని విద్యార్థి సంఘాలు , విలేకరులు పత్రికా ముఖంగా ఎన్నిసార్లు తెలిపిన పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం ఆ శాఖ అధికారులకు పాఠశాల యాజమాన్యాల మధ్య లావాదేవీలు ఏమన్నా నడుస్తున్నాయా అనే కోణంలో జిల్లా రాష్ట్ర అధికారులు కానీ విద్యాశాఖ మంత్రి సి యం రేవంత్ రెడ్డి గాని నిష్పక్షపాత చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# మాతృదేవోభవ అనాథ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి రూ. 1.25 లక్షల విరాళం







**ఆశ్రమ సేవా కార్యక్రమాలను కొనియాడిన దాత మర్రి నరసింహారెడ్డి**

**అనాథల భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి: ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి పిలుపు**

**తొలి అక్షరం/హైదరాబాద్:** మాతృదేవోభవ అనాథ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి మర్రి నరసింహారెడ్డి-సంతోష దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 1,25,000 ల ఆర్థిక సహాయాన్ని అందించారు. తమ స్వర్గీయ తల్లిదండ్రులు కీవశేవ మర్రి ముత్యం రెడ్డి, కీవశేవ మర్రి పెంటమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి అల్లుళ్ళు, కూతుళ్లు, మనుమళ్లు, మనవరాళ్లు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి నరసింహారెడ్డి మాట్లాడుతూ... స్వంత తల్లిదండ్రులనే సరిగ్గా చూసుకోలేని ప్రస్తుత కాలంలో, 150 మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పించి వారిని కంటికి రెప్పలా కాపాడుతున్న ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సేవలు ఎంతో గర్వించదగ్గవని కొనియాడారు. అనాథలెవరూ లేరనే సంకల్పంతో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ తమకు తోచిన సహాయం అందించాలని ఆయన కోరారు. ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి మాట్లాడుతూ... అనాథల కోసం చేపడుతున్న నూతన భవన నిర్మాణానికి దాతలు నగదు రూపంలోనే కాకుండా సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఇసుక వంటి భవన నిర్మాణ సామగ్రినైనా విరాళంగా ఇవ్వవచ్చని తెలిపారు. ఒక గది నిర్మాణానికి రూ. 1,25,000 ఖర్చవుతుందని, అలా గది నిర్మాణానికి సహాయం చేసిన దాతల పేర్లు, వారి చిత్రపటాలను ఆయా గదుల వద్ద శిలాఫలకాలపై ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సేవా కార్యక్రమంలో గట్టు గిరి ఆశ్రమ బృందం సభ్యులు మరియు మర్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం దిశగా పాకిస్థాన్



## నిప్పులు చెరిగిన ఇంగ్లండ్ జట్టు బౌలర్లు

## పెవిలియన్‌కు క్యూ కట్టిన పాక్ బ్యాటర్లు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో 238 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్.. 76 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ జట్టు ఇంకా 160 ప్లస్ రన్స్ వెనుకంజలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లు జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, ఓలీ రాబిన్సన్ నిప్పులు చెరగడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. షాన్ మసూద్(29) క్రీజులో నిలబడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని జోష్ టంచ్ పెవిలియన్ చేర్చాడు. అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), కెప్టెన్ సల్మాన్ అఘా(4) కూడా వెనుదిరగడంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో మహమ్మద్ రిజ్వాన్(8 బ్యాటింగ్)తో పాటు అలి ఉస్మాన్(2 బ్యాటింగ్) ఉన్నాడు. మరో సెషన్నర ఆట మిగిలి ఉండగా.. మూడో రోజు ఆటలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలనుంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలవ్వనుంది. అంతకుముందు 366/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోర్డాన్ కాక్స్(73), కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), డాన్ లారెన్స్ సత్తా చాటారు. పాక్ బౌలర్లలో అలి ఉస్మాన్(5/95) ఐదు వికెట్లు తీయగా.. ఖుర్రమ్ షెహ్‌జాద్(3/133) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ అలీ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. అబ్దుల్లా షఫీక్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇమామ్ ఉల్ హక్(42) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(5/51), జోష్ టంగ్(5/46) ఐదేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. గాయంతో బాబర్ ఆజామ్ ఈ మ్యాచ్‌కు దూరమవ్వడంతో పాక్ బ్యాటింగ్ లైనప్ బలహీనంగా మారింది. ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలబడలేకపోయాడు. మరోవైపు జో రూట్ అరుదైన ఘనత నమోదు చేశాడు. క్రీజులో పాతుకుపోయి ఆడిన రూట్ 112 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 66 రన్స్ చేసి పెవిలియన్ కు చేరాడు.

ఈ ఇన్నింగ్స్‌తో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఇండియన్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ 68 ఫిఫ్టీల రికార్డును రూట్ సమంగా చేసి, చరిత్రకెక్కాడు. వెస్టిండీస్ గ్రేట్ శివనారాయణ్ చంద్రపాల్ 66 ఫిఫ్టీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్, ఇండియా దిగ్గజం రాహుల్ ద్రవిడ్ 63 ఫిఫ్టీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కెప్టెన్‌గా 42వ సారి యాభై ప్లస్ స్కోరు సాధించిన రూట్ ఈ జాబితాలో ఐదో స్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ 61 స్కోర్లతో టాప్ స్థానం దక్కించుకున్నాడు.

# జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..



టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచ కప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించా లని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.




# సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో సాత్విక్- చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్- వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్‌లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్- చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్‌తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్ హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21- 18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్‌ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్‌కు అర్హత సాధించడమే కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్‌లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్‌లో ఓడిపోయింది.

# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ




భారత్‌కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్‌లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్ తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్‌ను 21-16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్‌లో భారత జోడీ సూపర్ కమ్‌బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్‌కు దిగింది. మ్యాచ్‌లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్‌ను ట్రీసా- గాయత్రి ద్వయం 21-15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్‌ను 21-13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్‌కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా - అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా - గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహబిలిటేషన్‌కు వెళ్లింది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఇటీవల ఇండోనేసియా ఓపెన్‌లో ఈ ద్వయం మళ్లీ బరిలోకి దిగింది. ఆపై యూఎస్ ఓపెన్, ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పైన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో విజేతగా నిలిచింది. ఇప్పుడు వరల్డ్ ఛాంపియన్స్‌షిప్స్‌లోనూ పతకం ఖాయం చేసుకుంది.

# సచిన్ రికార్డును సమం చేసిన రూట్

హైదరాబాద్ : పాకిస్తాన్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో జో రూట్ అరుదైన ఘనత సాధించాడు. పాక్ తో జరుగుతున్న తొలి టెస్ట్ సందర్భంగా 68వ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఇంగ్లాండు టెస్ట్ కెప్టెన్ రూట్... సచిన్ టెండూల్కర్ రికార్డ్ ను సమం చేశాడు. సచిన్ టెండూల్కర్ ఇప్పటి వరకు 68 అర్ధ సెంచరీలు టెస్టులలో సాధించారు. ఆ తర్వాత చందర్ పాల్ 66, బోర్డర్ 63, రాహుల్ ద్రావిడ్ 63 అర్ధ సెంచరీలు నమోదు చేశారు.



# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ



టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# నటి షావుకారు జానకి మృతి

### వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత షావుకారు సినిమాతో పేరు స్థిరం

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళు లు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి




సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా


రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని

అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి




చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల



లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విఘ్నే ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది. ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించాయి.



# 'స్పిరిట్'లో ప్రకాశ్ రాజ్ లేరు.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' చిత్రం నుంచి ఒక కీలక అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ నటించడం లేదని అధికారికంగా స్పష్టత వచ్చింది. చిత్ర నిర్మాత ప్రణయ్ వంగా స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ చిత్రంలోని జైలర్ పాత్ర కోసం తొలుత ప్రకాశ్ రాజ్‌ను సంప్రదించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది విడుదలైన టీజర్‌లో ప్రకాశ్ రాజ్ వాయిస్ ఓవర్ వినిపించడంతో ఆయన ఈ ప్రాజెక్టులో భాగమయ్యారని అందరూ భావించారు. అయితే, ఆ తర్వాత ఆయన ఈ సినిమా నుంచి తప్పుకున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా నిర్మాత చేసిన ప్రకటనతో ఆ వార్తలకు బలం చేకూరినట్లయింది.

మరోవైపు 'స్పిరిట్' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి అతిథి పాత్రలో కనిపించనున్నారంటూ వస్తున్న ఊహాగానాలకు కూడా ప్రణయ్ వంగా తెరదించారు. ఈ సినిమాలో చిరంజీవి ఎలాంటి క్యామియో చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు.

# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీభోర్సే వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది.

